సాక్షి రంగారెడ్డి

గురువారం ı 11 ı సెప్టెంబర్ ı 2025



వర్సిటీ.. ఇదేమిటి!

విద్యా పరిమళాలు వెదజల్లాల్సిన యూనివర్సిటీలో గంజాయి వాసన గుప్పుమంటోంది.

8లో▸



ఆటలు ముఖ్యం

విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ముఖ్యమని, ఎన్ఐఎన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష అన్నారు.

8లో▸



కేసీఆర్ గతే రేవంత్‌రెడ్డికి..

విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుంటే కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందని ఏబీవీపీ నాయకులు అన్నారు.

8లో▸

న్యూస్‌రీల్

ఆపరేటర్లను ఆదుకోవాలి



సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లు

మీర్‌పేట: ముందస్తు సమాచారం లేకుండా వైర్లు తొలగించడంతో దాదాపు 5 లక్షల మంది ఆపరేటర్లు రోడ్డున పడ్డారని, తమకు న్యాయం చేయాలని కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లు బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత 20 ఏళ్లుగా తాము ఇదే వృత్తిని కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ నిర్ణయంతో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో వర్క్ ఫ్రమ్ హోం ఉద్యోగులు, ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, కేబుల్ టీవీలు, బ్యాంకింగ్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిందని వివరించారు. తమకు మరో వృత్తి తెలియదని, ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆమె ప్రభుత్వంతో చర్చించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేబుల్, ఇంటర్నెట్ అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మణ్ ముదిరాజ్, శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, హనుమంతు, సాయినాథ్, చందు, శేఖర్, చారి తదితరులు ఉన్నారు.

పేదలకు పది లక్షల ఎకరాలు

- పంచిన ఘనత కమ్యూనిస్టులదే
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

అబ్దుల్లాపూర్‌మెట్: పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం ఆయన పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో కమ్యూనిస్టులు అగ్రభాగాన నిలిచారని గుర్తు చేశారు. నిజాం పాలన వ్యతిరేక పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ముఖ్యమైందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా రైతు కూలీల తరఫున పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి నర్సింహ, సభ్యులు శివకుమార్, ముత్యాలు, బాలరాజు, శ్రీశైలం, భిక్షపతి, ఊషయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శిగా పర్వతాలు గౌడ్



పర్వతాలును సన్మానిస్తున్న అధ్యాపకులు

కందుకూరు: కొత్తగూడ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ ఎం.పర్వతాలుగౌడ్ జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శిగా నియమితులైనట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి వెంక్యానాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.మంగరాజు ఆధ్వర్యంలో పీడీలు, అధ్యాపకులు ఆయన్ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీడీలు లాలూనాయక్, ఎం.ఈశ్వర్, భీక్యానాయక్, జి.జగన్, డాక్టర్ బాల్‌రాజ్, డాక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుడికి పరామర్శ



రఘునందన్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

షాద్‌నగర్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన 'సాక్షి'పాత్రికేయుడు రఘునందన్ పట్టణంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి ఆయన్ను పరామర్శించారు. డాక్టర్ అనురాగ్‌రెడ్డితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రఘునందన్‌కు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. పరామర్శించిన వారిలో విష్ణువర్ధన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రాంచందర్‌నాయక్, వెంకట్ తదితరులు ఉన్నారు.



మున్సిపాలిటీల్లో ముురికి పనులు!

టౌన్ ప్లానింగ్ విభాగాల్లో తిష్టవేసిన అవినీతి జలగలు

- అడ్డదారుల్లో పోస్టింగ్‌లు.. ఆ తర్వాత అక్రమ వసూళ్లు
- గ్రీన్‌జోన్, అసైన్డ్, ప్రభుత్వ, యూఎల్‌సీ భూముల్లోనే అవకతవకలు
- టీపీఓలకు తోడుగా రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే, విద్యుత్ అధికారులు
- వేధింపులు తట్టుకోలేక ఏసీబీకీ ఉప్పందిస్తున్న సామాన్యులు..
- కేసులకు వెరవని అక్రమార్కులు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: శివారు పట్టణ ప్రణాళిక విభాగాలు అవినీతికి నిలయంగా మారాయి. ఇక్కడ పని చేస్తున్న కొంత మంది అధికారులు అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడుతున్నారు. ఒక్కో పనికి ఒక్కో ధరను నిర్ణయించి యథేచ్ఛగా వసూళ్లకు పాల్పడుతున్నారు. లెక్కకు మించి ఆస్తులను కూడబెడుతున్నారు. ప్రభుత్వ పెద్దల సిఫార్సులు, ఉన్నతాధికారులకు భారీగా ముడుపులు ముట్టజెప్పి, ఫోకల్ పోస్టులను చేజిక్కించుకుంటున్నారు. తదనంతరం పెట్టిన పెట్టుబడిని.. తిరిగి సంపాదించుకోవద్దా? అంటూ బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ వసూళ్లలో ఉన్నతాధికారులకు సైతం వాటాలు చెల్లిస్తున్నట్లు బాహాటంగా చెబుతుండడంతో చేసేదేమీ లేక బాధితులు ఏసీబీని ఆశ్రయిస్తున్నారు. తామేమీ తక్కువ తిన్నామా? అన్నట్లు ఈ అవినీతి కేసుల్లో పట్టుబడుతున్న ఉద్యోగుల్లో పురుషులతో పాటు మహిళా ఉద్యోగులు సైతం పెద్ద సంఖ్యలో కన్పిస్తుండడం విశేషం.

ఏసీబీ వలకు చిక్కిన చేపలివే..

- నార్సింగి టీపీఓ మణిహారిక ఎల్‌ఆర్‌ఎస్ క్లియరెన్స్‌కు రూ.10 లక్షలు డిమాండ్ చేసి, రూ.నాలుగు లక్షలు తీసుకుంటూ అడ్డంగా దొరికింది.
- మణికొండ మున్సిపల్ పరిధిలోని జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి నల్లా కనెక్షన్‌కు రూ.30 వేలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడింది.
- రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఓ అక్రమ నిర్మాణానికి ఇంటి నంబర్ ఇచ్చేందుకు రూ.2 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.
- బడంగ్‌పేట్ టీపీఓ (సోషల్ మీడియాలో హల్‌చల్ చేసిన బుల్లెట్ బండి పెళ్లికొడుకు) ఆకుల అశోక్ దేవేందర్‌రెడ్డి అనే వ్యక్తి నుంచి రూ.30 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు.
- మణికొండ మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ దివ్యజ్యోతి ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆమె భర్త వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో ఉన్నతాధికారులు ఆమెను ఇక్కడి నుంచి తప్పించారు. ఆమెపై ఏసీబీ కేసు నమోదైనప్పటికీ ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదు.
- నెక్నంపూర్‌లోని ఓ నిర్మాణానికి నిరంభ్యంతర పత్రం జారీ కోసం రూ.2.50 లక్షలు డిమాండ్ చేసిన ఇరిగేషన్ ఏఈ నిఖేష్, గండిపేట సర్వేయర్ గణేశ్ ఎన్‌ఓసీ జారీ కోసం భారీగా డబ్బులు డిమాండ్‌చేసి పట్టుబడ్డారు. ఆ తర్వాత నీటిపారుదలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బన్సీలాల్, అసిస్టెంట్ ఇంజనీర్ కార్తీక్‌లను ఏసీబీ కేసులో అరెస్ట్ చేశారు. ఏఈ నిఖేష్ రూ.500 కోట్లకు పైగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించి, కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న విషయం విదితమే.
- గోపన్‌పల్లిలోని నిర్మాణంలో ఉన్న ఓ భవనానికి విద్యుత్ మీటర్ మంజూరు కోసం రూ.50 వేలు డిమాండ్ చేసి గచ్చిబౌలి డివిజన్ ఏడీఈ సతీశ్ ఏసీబీకి చిక్కారు. ఆయన రూ.వంద కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించారు.
- మంచాల మండలంలోని ఓ వెంచర్‌లో రోడ్డుకు అడ్డుగా ఉన్న 11 కేవీ లైన్ల తొలగింపునకు ఏడాది క్రితం సరూర్‌నగర్ డివిజన్ టెక్నికల్ డీఈ టి.రామ్మోహన్ రూ.18 వేలు లంచంగా తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.
- విక్టోరియా మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభుదాస్ గతేడాది సెప్టెంబర్‌లో ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.29 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.
- తుర్కయాంజాల్ పరిధిలోని 200 గజాల గ్రామ కంఠం భూమి రిజిస్ట్రేషన్‌కు రూ.70 వేలు లంచంగా తీసుకుంటూ వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఇటీవల ఏసీబీకి పట్టుబడ్డారు.
- పాస్‌బుక్‌లో జెండర్ సవరణకు డబ్బులు డిమాండ్ చేసిన కేసులో ఆమనగల్ తహసీల్దార్ లలిత సహా సర్వేయర్ రవిలపై ఇటీవలే కేసు నమోదైంది.
- భూమి పేరు మార్పిడి విషయంలో రూ.50 వేలు లంచంగా తీసుకుంటూ జూలై 1న తలకొండపల్లి తహసీల్దార్ నాగార్జున సహా వీఆర్‌ఏ యాదగిరి ఏసీబీకి దొరికారు.
- నిషేధిత జాబితాలోని భూమిని పట్టా భూమిగా మార్చేందుకు రూ.12 లక్షలు డిమాండ్ చేసిన ఘటనలో మే 28న ఇబ్రహీంపట్నం ఆర్‌ఐ కృష్ణను ఏసీబీ అరెస్ట్ చేసింది. ఆ తర్వాత తహసీల్దార్ ఆఫీసులో తనిఖీలు చేపట్టింది.
- నిషేధిత జాబితాలో ఉన్న 14 గుంటల వ్యవసాయ భూమిని పట్టా భూమిగా మార్చేందుకు గతేడాది ఆగస్టులో రూ.8 లక్షలు లంచంగా తీసుకుంటూ అప్పటి అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి సహా సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్ రెడ్డి ఏసీబీకి చిక్కారు.

అక్రమ నిర్మాణాలతో కాసుల వర్షం

గ్రీన్‌జోన్, యూఎల్‌సీ, అసైన్డ్ భూముల్లో ఫంక్షన్‌హాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, ఇతర బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. దీంతో ఇక్కడ పని చేస్తున్న టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, రిజిస్ట్రేషన్ అధికారులకు ఇవి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. మణికొండ, నార్సింగి, బండ్లగూడ జాగీర్ సహా 111 జీఓ పరిధిలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్, హిమాయత్‌సాగర్, శంషాబాద్, మెయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి మున్సిపాలిటీల్లోని నిర్మాణాలపై విధించిన పలు ఆంక్షలతో ఆయా శాఖల అధికారులకు లక్ష్మీ కటాక్షం కలుగుతోంది. గౌలిదొడ్డి, గిరిగిరిగడ్డ, మంచిరేవుల ఇందిరమ్మకాలనీ, కోకాపేట 250 గజాల కాలనీ మూడు అంతస్తులకే అనుమతులుండగా, ఆరు నుంచి ఏడు అంతస్తులకు మించి నిర్మిస్తున్నారు. అయ్యప్ప సొసైటీ, కిస్మత్‌పూర్, హైదర్షకోట్, బండ్లగూడ, టీఎన్‌జీఓ కాలనీ, అంజయ్య కాలనీ, సచివాలయ కో ఆపరేటివ్ సొసైటీల్లోని నిర్మాణాలు ఆయా శాఖల అధికారులకు పెద్ద సంఖ్యలో దోచిపెడుతున్నాయి. ఇక రాఘవేంద్రకాలనీ, శ్రీశ్రీ హోమ్స్ సరిహద్దు ప్రదేశాలు బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల అధికారులకు భారీ ఆదాయ వనరులుగా మారాయి. ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ కాలనీ, కుంట్లూరు, సాహెబ్‌నగర్ సర్వే నంబర్ 71/1 లోని వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు ఆయా టీపీఓలకు భారీగా సంపాదించి పెడుతున్నాయి.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

- శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి
- 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి చిత్రంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి, కాలె యాదయ్య

ఇబ్రహీంపట్నం రూరల్: విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్నం మహేందర్‌రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులే అన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. జిల్లా నుంచి 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. చేవెళ్ల శాసన సభ్యుడు కాలె యాదయ్య మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు ఎదగడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దయానంద్ గుప్తా, ఏవీఎన్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీఈఓ సుశీందర్‌రావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఏఐపై జాతీయ సదస్సు

వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు

షాద్‌నగర్‌రూరల్: గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 12, 13న కృత్రిమ మేథా(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)పై జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలె ఆధ్వర్యంలో నగరంలోని సెక్రెటేరియట్‌లో గిరిజన, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీతా పోలె మాట్లాడుతూ... గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఏఐపై జాతీయ సదస్సు ఉంటుందన్నారు. ఈ సదస్సులో ప్రత్యక్ష పద్ధతి(ఆఫ్‌లైన్), పరోక్ష పద్ధతి (ఆన్‌లైన్)లో సెమినార్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ సీతాలక్ష్మి, అడిషనల్ సెక్రెటరీ మాధవిదేవి, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలల డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ వేణుగోపాల్‌రావు, గిరిజన గురుకుల ఓఎస్డీ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీఆర్‌ఓ సంగీత తదితరులు

తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని ఐలమ్మ

జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తి వీర వనిత చాకలి ఐలమ్మ త్యాగమేనని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ సంగీత మాట్లాడుతూ.. ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. భూమి నాది, పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు, ప్రాణం పోయినా పంట పోనియ్య అని ఎదురుతిరిగిన ధీశాలి అని కొనియాడారు. భూ స్వాముల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

పాత అలైన్‌మెంట్‌నే కొనసాగించాలి



తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతుసంఘం నాయకులు, రైతులు

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్

ఆమనగల్లు: రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్ డిమాండ్ చేశారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి రైతుసంఘం, ప్రజాసంఘాల నాయకులు ధర్నా చేపట్టారు. అంతకుముందు తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ.. వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడానికి అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ప్రస్తుత అలైన్‌మెంట్‌తో సన్న, చిన్నకారు రైతుల భూములు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ప్రకటించుకుంటూ పేద రైతుల పొలాలు ఎందుకు లాక్కుందో చెప్పాలని ప్రశ్నించారు. మొదట ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య, సీపీఎం మండల కన్వీనర్ కురుమయ్య, నాయకులు శివశంకర్, వెంకటస్వామి, లక్ష్మయ్య, శ్రీను, పరమేశ్, నర్సింహారెడ్డి, యాదయ్య, రమేశ్, వెంకటేశ్, కృష్ణస్వామి, ధర్మారెడ్డి, రాములు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

'పట్నం'లో భారీ వర్షం

ఇబ్రహీంపట్నం: సుమారు రెండు గంటలపాటు కురిసిన వర్షానికి ఇబ్రహీంపట్నంలో వాతావరణం చల్లబడింది. వారం పది రోజులుగా ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో బుధవారం కురిసిన వర్షానికి ప్రజలు ఉపశమనం పొందారు. మంగల్‌పల్లిలో 86.8 మిల్లీమీటర్లు, ఇబ్రహీంపట్నంలో 34 మి.మీ, కొంగరకలాన్‌లో 32.5 మి.మీ, ఎలిమినేడులో 4 మి.మీ, తుర్కయంజాల్‌లో 49.8 మి.మీల వర్షపాతం నమోదయింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జన సంచారం నిలిచిపోయింది.



యూరియా కోసం యుద్ధం

- ఒక్క బస్తా కోసం తెల్లవారుజామునుంచే పడిగాపులు
- పంటను బతికించుకునేందుకు రైతుల తిప్పలు




మంచాల పీఏసీఎస్ వద్ద రైతుల క్యూ

మంచాల: యూరియా కొరత రైతులను వేధిస్తోంది. పనులు మానుకుని తెల్లవారుజాము నుంచే పడిగాపులు కాస్తున్నారు. మండల పరిధిలో 34 వేల ఎకరాలు సాగుకు అనువైన భూమి ఉంది. ఇందుకు సాధారణ సాగుభూమి 28 వేల ఎకరాలు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో ప్రస్తుతం 13,500 ఎకరాల్లో సాగు చేపట్టారు. గతేడాది వర్షాకాలంలో 12 వేల ఎకరాలు సాగు చేయగా ప్రభుత్వం 147 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసింది. ఈ ఏడాది అదనంగా మరో 1,500 ఎకరాలకు పైగా సాగు చేపట్టారు. ఇందుకు ప్రభుత్వం 300 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసింది. అయినప్పటికీ రైతులకు యూరియా కోసం ఎగబడుతూనే ఉన్నారు.

నిరాశలో రైతులు

మంచాల మండల పరిధిలో 23 పంచాయతీలకు మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రంలోనే యూరియా, ఎరువులు అందిస్తున్నారు. యూరియా సరఫరా చేస్తున్న విషయం తెలుసిన వెంటనే రైతులు ప్రైవేట్ వాహనాలు కిరాయి తీసుకుని పీఏసీఎస్ కేంద్రానికి వస్తున్నారు. 1,500 మంది క్యూలో ఉంటే కేవలం 400–500 మందికి మాత్రమే ఒక్కొక్క బస్తా చొప్పున ఇచ్చి పంపుతున్నారు. దీంతో మిగిలిన వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు.


ఇబ్బంది పడుతున్నాం



గతంలో యూరియా అందుబాటులో ఉండేది. ఇప్పుడే ఇస్తామని టోకెన్లు ఇచ్చారు. లైన్‌లో వేచి ఉన్నా ఒక్క బస్తా కూడా లభించలేదు. రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశా. యూరియా కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నా. రైతులకు సరిపడా యూరియా సరఫరా అయ్యేలా చూడాలి.

– గొడుగు రాములు, రైతు, చాంద్‌ఖాన్‌గూడ

వచ్చిన వెంటనే పంపిణీ



మంచాల పీఏసీఎస్ కార్యాలయానికి యూరియా వచ్చిన వెంటనే రైతులకు పంపిణీ చేస్తున్నాం. సాగు విస్తీర్ణం పెరగడంతో పంపిణీ ఇబ్బందిగా మారింది. పోలీసుల సహకారంతో సరఫరా చేస్తున్నాం.

– అచ్చన రమేశ్, ఇన్‌చార్జి సీఈఓ, మంచాల పీఏసీఎస్

అందరికీ అందిస్తాం



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇతర ప్రాంతాల నుంచి రాష్ట్రానికి రావాల్సిన యూరియా రవాణాకు ఇబ్బందిగా మారింది. ఏడాది వరి సాగు సైతం పెరిగింది. ఆలస్యమైనా ప్రతీ రైతుకు ఎరువులు అందజేస్తాం.

– శ్రీలత, మండల వ్యవసాయాధికారి, మంచాల

చదువుతో పాటు.. ఆటలు ముఖ్యం

ఎన్ఐఎన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష

కడ్తాల్: విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ముఖ్యమేనని, శారీరక శ్రమ తప్పనిసరిగా ఉండాలని జాతీయ పౌష్టికాహార పరిశోధన సంస్థ (ఎన్ఐఎన్) అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష అన్నారు. రోజువారి ఆహారంలో పోషక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో.. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పౌష్టికాహార పరిశోధన సంస్థ నిపుణులు విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం అరుణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రొఫెసర్ మాట్లాడారు. జంక్ ఫుడ్ తీసుకోవద్దని చెప్పారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పరిశోధన బృందం వంశీకృష్ణ, సప్తదీప ఘోష్, జాన్వీ, కుజిత, యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


విజేత విద్యార్థినులతో ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు

'కేసీఆర్ గతే రేవంత్‌రెడ్డికి పడుతుంది'


కూడలిలో బైఠాయించి ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలి
- ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుంటే గత ఎన్నికల్లో కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం ఏబీవీపీ నగర కార్యదర్శి నవీన్‌నాయక్ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్యకూడలిలో విద్యార్థులతో పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల బలిదానాలపై నిర్మించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. స్కాలర్‌షిప్ భిక్ష కాదు, విద్యార్థుల హక్కు అనే నినాదంతో విద్యార్థులు పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా నేటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయమన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను సకాలంలో చెల్లించకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేక, ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, లేనియెడలా ప్రజాప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఏబీవీపీ నాయకులు చందు, పవన్‌కళ్యాణ్, నవీన్, కోమల్, వినయ్, సాయి, జశ్వంత్, రాంచరణ్, రమేశ్, పాండు, భరత్ ఉన్నారు.

బీఎస్పీతోనే బహుజనులను న్యాయం

షాద్‌నగర్: బహుజన వర్గాలకు బీఎస్పీతోనే న్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రంశేఖర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బహుజనులకు శత్రువుగా మారాయన్నారు. ఆ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఆ నాయకులను ఓడించేందుకు బహుజనులు ఏకతాటిపైకి రావాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు. కార్యక్రమంలో దయానంద్‌రావు, చంద్రశేఖర్, దొడ్డి శ్రీనివాస్, ధర్మేందర్, అనంతరాములు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ సస్పెన్షన్

కొందుర్గు: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లేడ్ చౌదరిగూడ మండలం తుమ్మలపల్లిలైన్‌మెన్ ప్రభాకర్ రెడ్డి సస్పెండ్ అయ్యారు. నిత్యం మద్యం సేవించి విధులకు రావడమే కాకుండా.. అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలతో.. బుధవారం ట్రాన్స్‌కో డీఓ శ్యామ్ సుందర్ రెడ్డి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గణేశ్ ఉత్సవాల్లో రెచ్చిపోయిన పోకిరీలు

1612 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న షీ–టీమ్స్

సాక్షి, సిటీబ్యూరో: ఖైరతాబాద్ బడా గణేషుడి సహా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన ఉత్సవాల్లో పోకిరీలు రెచ్చిపోయారు. వీరిపై నిఘా ఉంచిన షీ–టీమ్స్ బృందాలు యువతులు, మహిళలను వేధిస్తున్న 1612 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాయి. వీరిలో 68 మంది మైనర్లు, 45 మంది 50 ఏళ్ల పైబడిన వారు కూడా ఉన్నారు. 1444 మందికి కౌన్సెలింగ్ ఇచ్చిన అధికారులు మిగిలిన వారిపై పెట్టీ కేసులు నమోదు చేశారు. వీరిని కోర్టులో హాజరుపరచగా రూ.50 నుంచి రూ.1050 వరకు జరిమానా పడింది. ఓ కేసులో మాత్రం నిందితుడిని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు డీసీపీ డాక్టర్ ఎన్‌జేపీ కవిత పేర్కొన్నారు.

వర్సిటీ.. ఇదేమిటి!

విద్యా పరిమళాలు వెదజల్లాల్సిన యూనివర్సిటీలో గంజాయి వాసన గుప్పుమంటోంది. డ్రగ్స్, గంజాయి, మద్యానికి బానిసలైన కొంతమంది విద్యార్థులు వర్సిటీ వాతావరణాన్ని కలుషితం, భయానకంగా మార్చేస్తున్నారు. ఉన్నత ఆశయాలతో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయంలో చేరుతున్న స్టూడెంట్లు అసాంఘిక శక్తులుగా మారడం ఆందోళన కలిగిస్తోంది.

- తరచూ వార్తల్లో ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం
- పెడదోవ పడుతున్న పలువురు విద్యార్థులు
- ఆందోళన కలిగిస్తున్న ర్యాగింగ్, గంజాయి, ఘర్షణలు
- వెలుగు చూస్తున్న పలు ఘటనలు
- పట్టించుకోని అధికారులు, పోలీసులు


ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం

శంకర్‌పల్లి: భావిభారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు పెడదోవపడుతున్నారు. నిత్యం ర్యాగింగ్, గంజాయి, ఘర్షణల్లో భాగం అవుతున్నారు. శంకర్‌పల్లి మండలం దొంతన్‌పల్లిలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ ఫైనాన్షియల్ ఎనలిస్ట్స్ ఆఫ్ ఇండియా (ఇక్ఫాయ్) విశ్వవిద్యాలయాన్ని 2008లో ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు రూ.లక్షలు వెచ్చించి మరీ అడ్మిషన్ తీసుకుంటున్నారు. పిల్లల చదువు కోసం ఇతర రాష్ట్రాల తల్లిదండ్రులు కళాశాలలోని హాస్టళ్లతో పాటు బయట ఉన్న ప్రైవేటు వసతి గృహాల్లో పిల్లలను చేర్పిస్తున్నారు. అయితే కొంతమంది విద్యార్థులు నిత్యం బయటకు వచ్చి వికృత చేష్టలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. దీంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పలుమార్లు పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. కానీ వీరిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు వెనుకడుగు వేస్తుండడం గమనార్హం.

డ్రగ్స్ టెస్టులో పాజిటివ్..

ఈనెల 4న కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులకు డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ రావడం, వారికి సరఫరా చేసింది సైతం కళాశాల విద్యార్థే కావడం సంచలనం రేపింది. అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి తల్లిదండ్రులను పిలిచి, కౌన్సెలింగ్, నోటీసులు ఇచ్చి పంపించేశారు. ఇంత మంది విద్యార్థులు డ్రగ్స్ టెస్టులో దొరికినా సోదాలు చేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

మచ్చుకు కొన్ని ఘటనలు..

▲ 2022 నవంబర్ 1న చోటుచేసుకున్న సంఘటన కళాశాలని కుదిపేసింది. ఇద్దరూ బీబీఏ విద్యార్థులు ప్రేమించుకొని, గొడవ పడ్డారు. అమ్మాయి వెళ్లి బంధువైన సీనియర్‌కి విషయం చెప్పింది. అది కాస్తా సీనియర్స్, జూనియర్స్ గొడవగా మారింది. పలువురు ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటనతో ఉలిక్కిపడ్డ యాజమాన్యం 12 మంది విద్యార్థులను సస్పెండ్ చేసింది. ఘటనపై ఎన్‌హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి నోటీసులు జారీ చేసింది.

▲ 2023 ఫిబ్రవరి 10న కళాశాల ఎదుట ముగ్గురు బయటి వ్యక్తులు బైక్ మీద వచ్చి విద్యార్థులకు లిక్విడ్ గంజాయి అమ్ముతూ పట్టుబడ్డారు. విద్యార్థులు తప్పించుకోగా అమ్మడానికి వచ్చిన వారిపై పోలీసులు ఎన్‌డీపీఎస్ యాక్టు కింద కేసు నమోదు చేశారు.

▲ 2019 జనవరి 19న అర్ధరాత్రి ఓ ఎంబీఏ విద్యార్థిని కళాశాల బయట తిరుగుతుండగా ఓ దాబా నిర్వాహకుడు ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీనిపై ఆమె ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ సమయంలో ఆమె మద్యం తాగి ఉనట్లు సమాచారం.

ఇష్టారీతిన వాహనాల పార్కింగ్

పెద్ద ఎత్తున విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసినప్పటికీ విద్యార్థులకు కనీసం పార్కింగ్ సౌకర్యం కల్పించలేదు. నిత్యం కళాశాలకు సొంత వాహనాల్లో వచ్చే విద్యార్థులు వారి వాహనాలను హైదరాబాద్– శంకర్‌పల్లి ప్రధాన రోడ్డు పక్కన ఇష్టారీతిన పార్కింగ్ చేస్తున్నారు. దీంతో కొన్నిసార్లు వాహన రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. కొంతమంది విద్యార్థులు కళాశాల ముందు ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వందల రూపాయలు చెల్లించి నిలుపుతున్నారు.


ఇటీవల విద్యార్థుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, సెల్‌ఫోన్లు

"చర్యలు తీసుకోవాలి

కొంతమంది విద్యార్థులు రాత్రి వేళ ఇబ్బందికర దుస్తులు వేసుకుని వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. కుటుంబంతో వెళ్లే సమయంలో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాం. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి.

– చంద్రశేఖర్, దొంతాన్‌పల్లి

పథకం బెడిసికొట్టింది..

- డ్రగ్స్ కేసులో యువ హీరోను ఇరికించేందుకు యత్నం
- సినీ నటిని బ్లాక్‌మెయిల్ చేసిన ఎక్సైజ్ కానిస్టేబుల్..
- విచారణ చేపట్టిన ఫిలింనగర్ పోలీసులు..
- ఉన్నతాధికారులకు అప్పగింత.
- డ్రగ్స్ పేరుతో ప్రముఖులకు బెదిరింపులు


ఎక్సైజ్ కానిస్టేబుల్ మహేశ్వర్‌రావు..

బంజారాహిల్స్: ఓ సినీ యువ హీరోను డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ పథకం వేశాడు. ఇందుకోసం సదరు హీరో స్నేహితురాలైన యువ నటిని ఎరగా వేద్దామనుకున్నాడు. ఈ విషయం పసిగట్టిన సదరు హీరో సినీ ఫక్కీలో పథకం వేసి అదే స్నేహితురాలితో ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను అడ్డంగా ఇరికించాడు. సినిమాను తలపించిన ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎస్ఎస్ఎల్ మహేశ్వర్‌రావు అలియాస్ ఎస్. మహేష్ గత కొంతకాలంగా జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, మాదాపూర్ ప్రాంతాల్లోని పబ్‌లలో పర్యటిస్తూ తాను ఎస్ఐనని, ఇన్‌స్పెక్టర్‌నని పరిచయం చేసుకుంటూ అక్కడికి వచ్చే సినీ నటుల కదలికలను గమనిస్తూ వస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఓ యువ హీరో పలుమార్లు తన భార్య, స్నేహితురాలైన నటితో కలిసి పబ్‌లకు వస్తుండడాన్ని అతను గుర్తించాడు. సదరు నటి కదలికలపై నిఘా పెట్టిన అతను ఆమెకు ఫోన్ చేసి తాను ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌నని, మీరు డ్రగ్స్ తీసుకుంటున్నారు.. నా వద్ద ఆధారాలు ఉన్నాయి.. వీడియోలు ఉన్నాయంటూ ఆమె వెళ్లిన ప్రాంతాల్లో తీసిన ఫోటోలను వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇటీవల ఆమె ఉంటున్న ఇంటికి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించడమే గాక తన కోరిక తీర్చకపోతే డ్రగ్స్ కేసులో ఇరికిస్తానని బ్లాక్‌మెయిల్ చేశాడు. ఓ యువ హీరో పేరు చెప్పి అతను కూడా డ్రగ్స్ తీసుకుంటున్నాడని చెప్పాలని ఆమెపై ఒత్తిడి చేశాడు. మహేశ్ వేధింపులు ఎక్కువ కావడంతో బాధితురాలు ఈ విషయాన్ని సదరు యువ హీరో భార్యకు చెప్పింది. అతను పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ఫిలింనగర్ పోలీసులు మంగళవారం సదరు నటిని విచారించడంతో ఆమె తనకు జరుగుతున్న వేధింపులను పోలీసుల దృష్టికి తీసుకువచ్చింది. పోలీసులు ఎక్సైజ్ కానిస్టేబుల్ మహేశ్వర్‌రావును అదుపులోకి తీసుకుని విచారించారు. అయితే తాను కొందరు సినీనటులను డ్రగ్స్ కేసులో అరెస్టు చేసేందుకు ఈ పథకం వేశానని మహేశ్వర్‌రావు పోలీసులకు చెప్పాడు. అయితే అతను సీఐనని ఎందుకు చెప్పుకుంటున్నాడు.. ఆ నటిని ఎందుకు ఫాలో అయ్యాడు.. ఆ హీరోను ఎందుకు బుక్ చేద్దామనుకున్నాడు.. తదితర విషయాలపై ఆరా తీయగా అతను గత కొంతకాలంగా టాలీవుడ్ ప్రముఖులను బెదిరిస్తున్నట్లుగా నిర్ధారణ అయ్యింది. పలువురు సినీ ప్రముఖుల ఇంటికి వెళ్లి డబ్బులు కూడా దండుకున్నట్లు తేలింది. డబ్బులు ఇవ్వకపోతే ఇంట్లో డ్రగ్స్ దొరికాయని కేసు పెడతానని బ్లాక్‌మెయిల్ చేసినట్లు నిర్ధారించారు. అంతేకాకుండా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్ ప్రాంతాల్లో పలువురు పబ్ యజమానుల నుంచి రూ. లక్షలు వసూలు చేసినట్లు తేలింది. కొందరు మహిళలను బెదిరించి వారి నుంచి డబ్బులు వసూలు చేయడమే కాకుండా, వారితో అసభ్యంగా ప్రవర్తించినట్లు వెలుగులోకి వచ్చింది. ఆయన కాల్ డేటా, నగదు లావాదేవీలు, వాట్సాప్, సోషల్ మీడియా మెసేజ్‌లను పరిశీలించిన పోలీసులు ఇప్పటివరకు 25 మంది సినీ ప్రముఖులు, వ్యాపార, పారిశ్రామిక వేత్తలను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సదరు కానిస్టేబుల్ ట్రూ కాలర్‌లో తాను సీఐనంటూ, డ్రగ్స్ పట్టుకోవడంలో దేశ ముదురునంటూ మోసాలకు పాల్పడుతున్నాడని ఇటీవల కొందరు సినీ ప్రముఖులు కూడా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తేలింది. నిందితుడిని విచారించిన ఫిలింనగర్ పోలీసులు విచారణ నివేదికతో పాటు ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు.

ఆవులను తరలిస్తున్న కంటైనర్ పట్టివేత

గోశాలకు మూగజీవాల తరలింపు


పట్టుబడిన వాహనం

నందిగామ: గుట్టు చప్పుడు కాకుండా 32 ఆవులను తరలిస్తున్న ఓ కంటైనర్ వాహనాన్ని నందిగామ పోలీసులు బుధవారం సాయంత్రం పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపూరం జిల్లా నుంచి హైదరాబాదు వైపునకు భారీ వాహనంలో ఆవులను తరలిస్తున్నారనే విషయాన్ని హిందూ జన జాగృతి సమితి కార్యకర్త రఘువీర్ సింగ్ తెలుసుకున్నారు. అనంతరం ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు బైపాస్ రహదారిపై కాపు కాసి, వాహనాన్ని పట్టుకున్నారు. అందులోని మూగజీవాలను నగరంలోని సమర్థ గోశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

ఇబ్రహీంపట్నం: పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిని ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.55 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం అర్ధరాత్రి పట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎలిమినేడు గ్రామ పరిధిలో జూదం ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశారు. జూదరులను పట్టుకొన్నారు. నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి


రఘువీర్(ఫైల్)

కొందుర్గు: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండల పరిధి మహదేవ్‌పూర్ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా, బల్లికురువ మండలం, కొర్రపాలెం గ్రామానికి చెందిన కుంచాల రఘువీర్(36) రెండేళ్ల క్రితం షాద్‌నగర్ ప్రాంతానికి వలస వచ్చాడు. తాపీపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రేగడిచిలకమ్మరిలో పనిచేస్తున్నాడు. కొందుర్గులో మరో సైట్ వద్ద పని ఉందని బైక్‌పై వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో మహదేవ్‌పూర్ చెరవుకట్టపై మధ్యాహ్నం 12.30 గంటలకు అతని బైక్‌ను మరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సదరు వ్యక్తి తీవ్రగాయాలతో మృతి చెందాడు. మృతుడి బావ మరిది కల్యాణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రవీందర్ తెలిపారు.

విద్యుదాఘాతంతో కార్మికుడు..

ఇబ్రహీంపట్నం: ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు ఇనప రాడ్ తగిలి ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన పట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన శివ నాగరాజు(34) భవన నిర్మాణ కార్మికుడుగా పనిచేస్తున్నాడు. పోచారం గ్రామంలో నిర్మాణ పనుల్లో భాగంగా ఇనుప రాడ్‌ను భవనం పైకి తీసుకెళ్తున్న క్రమంలో 11 కేవీ విద్యుత్ వైర్లు తగిలాయి. దీంతో కరెంట్ షాక్‌తో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. కేసు దర్యాప్తులో ఉంది.

మార్టిగేజ్ విధానంపై వివరణ ఇవ్వండి

కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో భవన నిర్మాణాలకు మార్టిగేజ్ విధానం అమలు చేయడాన్ని సవాలు చేస్తూ, బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. ఈ అంశంపై వారం రోజుల్లోగా పిటిషన్ దాఖలు చేయాల్సిందిగా సూచిస్తూ కంటోన్మెంట్ బోర్డుకు నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంగా మన్నె క్రిషాంక్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలో 200 చదరపు మీటర్లకు పైబడిన నిర్మాణాలకు మాత్రమే అమల్లో ఉన్న మార్టిగేజ్ విధానాన్ని, కంటోన్మెంట్‌లో కేవలం 111 చదరపు మీటర్ల నుంచే అమలు చేయడం దారుణమన్నారు. సామాన్య, మధ్యతరగతి కంటోన్మెంట్ ప్రజల సొంతింటి కలను జటిలం చేసే ఈ చర్యలను ఉపసంహరించుకోవాల్సిందిగా తాను డిమాండ్ చేశానన్నారు. బోర్డు అధికారులు ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం చట్టబద్ధతను సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో భాగంగా మార్టిగేజ్ విధానం అమలు చేస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విధానం వల్ల చిన్న ప్లాట్‌లలో నిర్మాణాలు చేపట్టే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కఠినమైన కంటోన్మెంట్ నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టడం వల్ల పేద, మధ్య తరగతి వర్గాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. జీహెచ్ఎంసీని ఆదర్శంగా తీసుకునే బోర్డు అధికారులు, అదే తరహా నిబంధనలు అమలు చేయాలన్నారు.

రచన జర్నలిజం కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్‌నగర్ : నారాయణగూడలో రచన జర్నలిజం కళాశాలలో రెగ్యులర్, కరస్పాండెన్స్ విధానంలో జర్నలిజంలో పీజీ డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పీజీ డిప్లమా కోర్సులో చేరడానికి ఏదైనా డిగ్రీ, సర్టిఫికెట్ కోర్సులో చేరేందుకు 10వ తరగతి పాసైనవారు అర్హులని తెలిపారు. సెప్టెంబర్ 30లోగా దరఖాస్తులు తీసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ : 040–23261335 లేదా 9959640797 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

14 ప్రవక్త మహ్మద్ జయంతి సభ

సాక్షి,సిటీబ్యూరో: తామీర్–ఎ–మిల్లత్ 76వ 'యామ్–ఎ–రహ్మతుల్ లిల్ ఆలమీన్' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14న ఉదయం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తామీర్–ఎ–మిల్లత్ అధ్యక్షుడు ముహమ్మద్ జియావుద్దీన్ నయ్యర్ పర్యవేక్షణలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి దేశంలోని ప్రముఖ పండితులు, మేధావులతో పాటు స్థానిక ఉలమాలు హాజరుకానున్నారు. రెండో రోజు 15న రాత్రి చంచల్‌గూడ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో 'యామ్–ఎ–సహాబా' ఉంటుందని సభ నిర్వాహకులు తెలిపారు.


నీట మునిగిన పూలతోట


అమ్దాపూర్ సమీపంలో పరుగులు తీస్తున్న ఈసీ వాగు

ఓ వైపు భగభగ.. మరో వైపు జలకళ

ఎగువ నుంచి వరద
- దిగువన ఈసీ పరుగులు
- నీటిపాలైన పంటపొలాలు


అమ్దాపూర్- కాశీంబౌలిలో నీట మునిగిన వరిపంట

మొయినాబాద్‌రూరల్: ఓ వైపు సూర్యుడి భగభగలు. మరోవైపు చినుకు వర్షం పడకపోయినా ఈసీకి ఉన్నట్టుండి వరద ప్రవాహం పోటెత్తింది. పంటపొలాలను ముంచెత్తింది. రైతులను నట్టేట ముంచింది. ఎగువ ప్రాంతమైన వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల నుంచి మొదలైన ఈసీ.. అక్కడ మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు మన్నెగూడ, చేవెళ్లతో పాటు మొయినాబాద్ మండలాన్ని తాకుతూ.. హిమాయత్‌సాగర్‌కు నీరు చేర్చే ఈసీ బుధవారం ఉదయం 9 గంటలకు ఉరకలు పెట్టింది. చుట్టూ ఉన్న పూలతోటలు, వరి చేలను నామరూపాల్లేకుండా చేసింది. స్థానికంగా వరుణుడు కరుణించకపోయినా.. ఉదయం నుంచి సాయంత్రం వరకు వాగు ప్రవహిస్తుండడంతో పరిసర ప్రాంతాల ప్రజలు, వాహనాదారులు ఆసక్తిగా తిలకించారు. ఆశ్చర్యానికి లోనయ్యారు.

సాక్షి రంగారెడ్డి

గురువారం । 11 । సెప్టెంబర్ । 2025



వర్సిటీ.. ఇదేమిటి!

విద్యా పరిమళాలు వెదజల్లాల్సిన యూనివర్సిటీలో గంజాయి వాసన గుప్పుమంటోంది.

8లో ▸



ఆటలు ముఖ్యం

విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ముఖ్యమని ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష అన్నారు.

8లో ▸



కేసీఆర్ గతే రేవంత్‌రెడ్డికి..

విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుంటే కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందని ఏబీవీపీ నాయకులు అన్నారు.

8లో ▸

న్యూస్‌రీల్

ఆపరేటర్లను ఆదుకోవాలి



సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లు

మీర్‌పేట: ముందస్తు సమాచారం లేకుండా వైర్లు తొలగించడంతో దాదాపు 5 లక్షల మంది ఆపరేటర్లు రోడ్డున పడ్డారని, తమకు న్యాయం చేయాలని కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లు బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత 20 ఏళ్లుగా తాము ఇదే వృత్తిని కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ నిర్ణయంతో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో వర్క్ ఫ్రమ్ హోం ఉద్యోగులు, ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, కేబుల్ టీవీలు, బ్యాంకింగ్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిందని వివరించారు. తమకు మరో వృత్తి తెలియదని, ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆమె ప్రభుత్వంతో చర్చించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేబుల్, ఇంటర్నెట్ అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మణ్ ముదిరాజ్, శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, హనుమంతు, సాయినాథ్, చందు, శేఖర్, చారి తదితరులు ఉన్నారు.

పేదలకు పది లక్షల ఎకరాలు

- పంచిన ఘనత కమ్యూనిస్టులదే
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

అబ్దుల్లాపూర్‌మెట్: పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం ఆయన పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో కమ్యూనిస్టులు అగ్రభాగాన నిలిచారని గుర్తు చేశారు. నిజాం పాలన వ్యతిరేక పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ముఖ్యమైందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా రైతు కూలీల తరఫున పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి నర్సింహ, సభ్యులు శివకుమార్, ముత్యాలు, బాలరాజు, శ్రీశైలం, భిక్షపతి, ఊషయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శిగా పర్వతాలు గౌడ్



పర్వతాలును సన్మానిస్తున్న అధ్యాపకులు

కందుకూరు: కొత్తగూడ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ ఎం.పర్వతాలుగౌడ్ జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శిగా నియమితులైనట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి వెంక్యానాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.మంగరాజు ఆధ్వర్యంలో పీడీలు, అధ్యాపకులు ఆయన్ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీడీలు లాలూనాయక్, ఎం.ఈశ్వర్, భీక్యానాయక్, జి.జగన్, డాక్టర్ బాల్‌రాజ్, డాక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుడికి పరామర్శ



రఘునందన్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

షాద్‌నగర్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన 'సాక్షి'పాత్రికేయుడు రఘునందన్ పట్టణంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి ఆయన్ను పరామర్శించారు. డాక్టర్ అనురాగ్‌రెడ్డితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రఘునందన్‌కు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. పరామర్శించిన వారిలో విష్ణువర్ధన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రాంచందర్‌నాయక్, వెంకట్ తదితరులు ఉన్నారు.



మున్సిపాలిటీల్లో మురికి పనులు!

టౌన్ ప్లానింగ్ విభాగాల్లో తిష్టవేసిన అవినీతి జలగలు

- అడ్డదారుల్లో పోస్టింగ్‌లు.. ఆ తర్వాత అక్రమ వసూళ్లు
- గ్రీన్‌జోన్, అసైన్డ్, ప్రభుత్వ, యూఎల్‌సీ భూముల్లోనే అవకతవకలు
- టీపీఓలకు తోడుగా రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే, విద్యుత్ అధికారులు
- వేధింపులు తట్టుకోలేక ఏసీబీకీ ఉప్పందిస్తున్న సామాన్యులు..
- కేసులకు వెరవని అక్రమార్కులు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: శివారు పట్టణ ప్రణాళిక విభాగాలు అవినీతికి నిలయంగా మారాయి. ఇక్కడ పని చేస్తున్న కొంత మంది అధికారులు అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడుతున్నారు. ఒక్కో పనికి ఒక్కో ధరను నిర్ణయించి యథేచ్ఛగా వసూళ్లకు పాల్పడుతున్నారు. లెక్కకు మించి ఆస్తులను కూడబెడుతున్నారు. ప్రభుత్వ పెద్దల సిఫార్సులు, ఉన్నతాధికారులకు భారీగా ముడుపులు ముట్టజెప్పి, ఫోకల్ పోస్టులను చేజిక్కించుకుంటున్నారు. తదనంతరం పెట్టిన పెట్టుబడిని.. తిరిగి సంపాదించుకోవద్దా? అంటూ బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ వసూళ్లలో ఉన్నతాధికారులకు సైతం వాటాలు చెల్లిస్తున్నట్లు బాహాటంగా చెబుతుండడంతో చేసేదేమీ లేక బాధితులు ఏసీబీని ఆశ్రయిస్తున్నారు. తామేమీ తక్కువ తిన్నామా? అన్నట్లు ఈ అవినీతి కేసుల్లో పట్టుబడుతున్న ఉద్యోగుల్లో పురుషులతో పాటు మహిళా ఉద్యోగులు సైతం పెద్ద సంఖ్యలో కన్పిస్తుండడం విశేషం.

ఏసీబీ వలకు చిక్కిన చేపలివే..

- నార్సింగి టీపీఓ మణిహారిక ఎల్ఆర్ఎస్ క్లియరెన్స్‌కు రూ.10 లక్షలు డిమాండ్ చేసి, రూ.నాలుగు లక్షలు తీసుకుంటూ అడ్డంగా దొరికింది.
- మణికొండ మున్సిపల్ పరిధిలోని జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి నల్లా కనెక్షన్‌కు రూ.30 వేలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడింది.
- రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఓ అక్రమ నిర్మాణానికి ఇంటి నంబర్ ఇచ్చేందుకు రూ.2 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.
- బడంగ్‌పేట్ టీపీఓ (సోషల్ మీడియాలో హల్‌చల్ చేసిన బుల్లెట్ బండి పెళ్లికొడుకు) ఆకుల అశోక్ దేవేందర్‌రెడ్డి అనే వ్యక్తి నుంచి రూ.30 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు.
- మణికొండ మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ దివ్యజ్యోతి ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆమె భర్త వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో ఉన్నతాధికారులు ఆమెను ఇక్కడి నుంచి తప్పించారు. ఆమెపై ఏసీబీ కేసు నమోదైనప్పటికీ ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదు.
- నెక్నంపూర్‌లోని ఓ నిర్మాణానికి నిరంభ్యంతర పత్రం జారీ కోసం రూ.2.50 లక్షలు డిమాండ్ చేసిన ఇరిగేషన్ ఏఈ నిఖేష్, గండిపేట సర్వేయర్ గణేశ్ ఎన్‌ఓసీ జారీ కోసం భారీగా డబ్బులు డిమాండ్ చేసి పట్టుబడ్డారు. ఆ తర్వాత నీటిపారుదలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బన్సీలాల్, అసిస్టెంట్ ఇంజనీర్ కార్తీక్‌లను ఏసీబీ కేసులో అరెస్ట్ చేశారు. ఏఈ నిఖేష్ రూ.500 కోట్లకు పైగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించి, కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న విషయం విదితమే.
- గోపన్‌పల్లిలోని నిర్మాణంలో ఉన్న ఓ భవనానికి విద్యుత్ మీటర్ మంజూరు కోసం రూ.50 వేలు డిమాండ్ చేసి గచ్చిబౌలి డివిజన్ ఏడీఈ సతీశ్ ఏసీబీకి చిక్కారు. ఆయన రూ.వంద కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించారు.
- మంచాల మండలంలోని ఓ వెంచర్‌లో రోడ్డుకు అడ్డుగా ఉన్న 11 కేవీ లైన్ల తొలగింపునకు ఏడాది క్రితం సరూర్‌నగర్ డివిజన్ టెక్నికల్ డీఈ టి.రామ్మోహన్ రూ.18 వేలు లంచంగా తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.
- విక్టోరియా మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభుదాస్ గతేడాది సెప్టెంబర్‌లో ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.29 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.
- తుర్కయాంజాల్ పరిధిలోని 200 గజాల గ్రామ కంఠం భూమి రిజిస్ట్రేషన్‌కు రూ.70 వేలు లంచంగా తీసుకుంటూ వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఇటీవల ఏసీబీకి పట్టుబడ్డారు.
- పాస్‌బుక్‌లో జెండర్ సవరణకు డబ్బులు డిమాండ్ చేసిన కేసులో ఆమనగల్ తహసీల్దార్ లలిత సహా సర్వేయర్ రవిలపై ఇటీవలే కేసు నమోదైంది.
- భూమి పేరు మార్పిడి విషయంలో రూ.50 వేలు లంచంగా తీసుకుంటూ జూలై 1న తలకొండపల్లి తహసీల్దార్ నాగార్జున సహా వీఆర్‌ఏ యాదగిరి ఏసీబీకి దొరికారు.
- నిషేధిత జాబితాలోని భూమిని పట్టా భూమిగా మార్చేందుకు రూ.12 లక్షలు డిమాండ్ చేసిన ఘటనలో మే 28న ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణను ఏసీబీ అరెస్ట్ చేసింది. ఆ తర్వాత తహసీల్దార్ ఆఫీసులో తనిఖీలు చేపట్టింది.
- నిషేధిత జాబితాలో ఉన్న 14 గుంటల వ్యవసాయ భూమిని పట్టా భూమిగా మార్చేందుకు గతేడాది ఆగస్టులో రూ.8 లక్షలు లంచంగా తీసుకుంటూ అప్పటి అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి సహా సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్ రెడ్డి ఏసీబీకి చిక్కారు.

అక్రమ నిర్మాణాలతో కాసుల వర్షం

గ్రీన్‌జోన్, యూఎల్‌సీ, అసైన్డ్ భూముల్లో ఫంక్షన్‌హాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, ఇతర బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. దీంతో ఇక్కడ పని చేస్తున్న టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, రిజిస్ట్రేషన్ అధికారులకు ఇవి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. మణికొండ, నార్సింగి, బండ్లగూడ జాగీర్ సహా 111 జీఓ పరిధిలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్, హిమాయత్‌సాగర్, శంషాబాద్, మెయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి మున్సిపాలిటీల్లోని నిర్మాణాలపై విధించిన పలు ఆంక్షలతో ఆయా శాఖల అధికారులకు లక్ష్మీ కటాక్షం కలుగుతోంది. గౌలిదొడ్డి, గిరిగిరిగడ్డ, మంచిరేవుల ఇందిరమ్మకాలనీ, కోకాపేట 250 గజాల కాలనీ మూడు అంతస్తులకే అనుమతులుండగా, ఆరు నుంచి ఏడు అంతస్తులకు మించి నిర్మిస్తున్నారు. అయ్యప్ప సొసైటీ, కిస్మత్‌పూర్, హైదర్షకోట్, బండ్లగూడ, టీఎన్‌జీఓ కాలనీ, అంజయ్య కాలనీ, సచివాలయ కో ఆపరేటివ్ సొసైటీల్లోని నిర్మాణాలు ఆయా శాఖల అధికారులకు పెద్ద సంఖ్యలో దోచిపెడుతున్నాయి. ఇక రాఘవేంద్రకాలనీ, శ్రీశ్రీ హోమ్స్ సరిహద్దు ప్రదేశాలు బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల అధికారులకు భారీ ఆదాయ వనరులుగా మారాయి. ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ కాలనీ, కుంట్లూరు, సాహెబ్‌నగర్ సర్వే నంబర్ 71/1 లోని వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు ఆయా టీపీఓలకు భారీగా సంపాదించి పెడుతున్నాయి.



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీఆర్ఓ సంగీత తదితరులు

తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని ఐలమ్మ

జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తి వీర వనిత చాకలి ఐలమ్మ త్యాగమేనని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ సంగీత మాట్లాడుతూ.. ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. భూమి నాది, పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు, ప్రాణం పోయినా పంట పోనియ్య అని ఎదురుతిరిగిన ధీశాలి అని కొనియాడారు. భూ స్వాముల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాత అలైన్‌మెంట్‌నే కొనసాగించాలి



తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతుసంఘం నాయకులు, రైతులు

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్

ఆమనగల్లు: రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్ డిమాండ్ చేశారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి రైతుసంఘం, ప్రజాసంఘాల నాయకులు ధర్నా చేపట్టారు. అంతకుముందు తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ.. వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడానికి అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ప్రస్తుత అలైన్‌మెంట్‌తో సన్న, చిన్నకారు రైతుల భూములు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ప్రకటించుకుంటూ పేద రైతుల పొలాలు ఎందుకు లాక్కుందో చెప్పాలని ప్రశ్నించారు. మొదట ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య, సీపీఎం మండల కన్వీనర్ కురుమయ్య, నాయకులు శివశంకర్, వెంకటస్వామి, లక్ష్మయ్య, శ్రీను, పరమేశ్, నర్సింహారెడ్డి, యాదయ్య, రమేశ్, వెంకటేశ్, కృష్ణస్వామి, ధర్మారెడ్డి, రాములు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

- శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి
- 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి చిత్రంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి, కాలె యాదయ్య

ఇబ్రహీంపట్నం రూరల్: విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్నం మహేందర్‌రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులే అన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. జిల్లా నుంచి 207 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. చేవెళ్ల శాసన సభ్యుడు కాలె యాదయ్య మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు ఎదగడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దయానంద్ గుప్తా, ఏవీఎన్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీఈఓ సుశీందర్‌రావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఏఐపై జాతీయ సదస్సు

వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు

షాద్‌నగర్‌రూరల్: గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 12, 13న కృత్రిమ మేధా(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)పై జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతాపోలె ఆధ్వర్యంలో నగరంలోని సెక్రెటేరియట్‌లో గిరిజన, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతా పోలె మాట్లాడుతూ... గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఏఐపై జాతీయ సదస్సు ఉంటుందన్నారు. ఈ సదస్సులో ప్రత్యక్ష పద్ధతి(ఆఫ్‌లైన్), పరోక్ష పద్ధతి (ఆన్‌లైన్)లో సెమినార్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ సీతాలక్ష్మి, అడిషనల్ సెక్రెటరీ మాధవిదేవి, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలల డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ వేణుగోపాల్‌రావు, గిరిజన గురుకుల ఓఎస్డీ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

❖ 'పట్నం'లో భారీ వర్షం

ఇబ్రహీంపట్నం: సుమారు రెండు గంటలపాటు కురిసిన వర్షానికి ఇబ్రహీంపట్నంలో వాతావరణం చల్లబడింది. వారం పది రోజులుగా ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో బుధవారం కురిసిన వర్షానికి ప్రజలు ఉపశమనం పొందారు. మంగల్‌పల్లిలో 86.8 మిల్లీమీటర్లు, ఇబ్రహీంపట్నంలో 34 మి.మీ, కొంగరకలాన్‌లో 32.5 మి.మీ, ఎలిమినేడులో 4 మి.మీ, తుర్కయంజాల్‌లో 49.8 మి.మీల వర్షపాతం నమోదయింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జన సంచారం నిలిచిపోయింది.



యూరియా కోసం యుద్ధం

- ఒక్క బస్తా కోసం తెల్లవారుజామునుంచే పడిగాపులు
- పంటను బతికించుకునేందుకు రైతుల తిప్పలు



మంచాల పీఏసీఎస్ వద్ద రైతుల క్యూ

మంచాల: యూరియా కొరత రైతులను వేధిస్తోంది. పనులు మానుకుని తెల్లవారుజాము నుంచే పడిగాపులు కాస్తున్నారు. మండల పరిధిలో 34 వేల ఎకరాలు సాగుకు అనువైన భూమి ఉంది. ఇందుకు సాధారణ సాగుభూమి 28 వేల ఎకరాలు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో ప్రస్తుతం 13,500 ఎకరాల్లో సాగు చేపట్టారు. గతేడాది వర్షాకాలంలో 12 వేల ఎకరాలు సాగు చేయగా ప్రభుత్వం 147 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసింది. ఈ ఏడాది అదనంగా మరో 1,500 ఎకరాలకు పైగా సాగు చేపట్టారు. ఇందుకు ప్రభుత్వం 300 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసింది. అయినప్పటికీ రైతులకు యూరియా కోసం ఎగబడుతూనే ఉన్నారు.

నిరాశలో రైతులు

మంచాల మండల పరిధిలో 23 పంచాయతీలకు మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రంలోనే యూరియా, ఎరువులు అందిస్తున్నారు. యూరియా సరఫరా చేస్తున్న విషయం తెలుసిన వెంటనే రైతులు ప్రైవేట్ వాహనాలు కిరాయి తీసుకుని పీఏసీఎస్ కేంద్రానికి వస్తున్నారు. 1,500 మంది క్యూలో ఉంటే కేవలం 400–500 మందికి మాత్రమే ఒక్కొక్క బస్తా చొప్పున ఇచ్చి పంపుతున్నారు. దీంతో మిగిలిన వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



గతంలో యూరియా అందుబాటులో ఉండేది. ఇప్పుడే ఇస్తామని టోకెన్లు ఇచ్చారు. లైన్‌లో వేచి ఉన్నా ఒక్క బస్తా కూడా లభించలేదు. రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశా. యూరియా కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నా. రైతులకు సరిపడా యూరియా సరఫరా అయ్యేలా చూడాలి.

– గొడుగు రాములు, రైతు, చాంద్‌ఖాన్‌గూడ

వచ్చిన వెంటనే పంపిణీ



మంచాల పీఏసీఎస్ కార్యాలయానికి యూరియా వచ్చిన వెంటనే రైతులకు పంపిణీ చేస్తున్నాం. సాగు విస్తీర్ణం పెరగడంతో పంపిణీ ఇబ్బందిగా మారింది. పోలీసుల సహకారంతో సరఫరా చేస్తున్నాం.

– అచ్చన రమేశ్, ఇన్‌చార్జి సీఈఓ, మంచాల పీఏసీఎస్

అందరికీ అందిస్తాం



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇతర ప్రాంతాల నుంచి రాష్ట్రానికి రావాల్సిన యూరియా రవాణాకు ఇబ్బందిగా మారింది. ఏడాది వరి సాగు సైతం పెరిగింది. ఆలస్యమైనా ప్రతీ రైతుకు ఎరువులు అందజేస్తాం.

– శ్రీలత, మండల వ్యవసాయాధికారి, మంచాల